రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటే

- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:

సకల జనుల విజయ సంకల్ప సభలో మాట్లాడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బహిరంగంగా ఒకరిపై ఒకరు విమర్శిలు చేసుకుంటున్న ప్పటికి ఈ రెండు పార్టీలు ఒక్కటేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోది విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోది హాజరై ప్రసంగించారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణే బిజెపి లక్ష్యమన్నారు. డబుల్ ఇంజన్ సార్కారుతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రజలు 9 ఏండ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం, 70ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల నుండి విముక్తి కోరుకుంటున్నారన్నారు.విద్యార్థులు, యువత భవిష్యత్ భాగుపడాలంటే బిజెపిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోది కోరారు.దళితున్ని సిఎం చేస్తానని హమీ ఇచ్చిన కెసిఆర్ ఎందుకు చేయాలేదని ఆయన ప్రశ్నించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ స్కీముల పేరుతో రాష్ట్రన్ని లూటి చేసిందని..బిఆర్ఎస్ నేతలకు డబ్బు కావాలంటే కొత్త ప్రాజెక్టులను నిర్మిస్తారని విమర్శించారు.విద్యార్థులు, యువత, నిరుద్యోగుల భవిష్యత్ బాగుపడాలంటే అది బిజెపితోనే సాధ్యమని చెప్పారు.గిరిజన మహిళను భారత రాష్ట్ర పతిని చేయడానికి బిజెపి ప్రతిపాదాస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్ వ్యతిరేఖించారని విమర్శించారు.ప్రజలు బిజెపి ఆశిర్వదించి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకరావాలని పిలుపునిచ్చారు.ప్రసంగం మధ్యలో తెలుగులో మాట్లాడుతూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. సభకు ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల నుండి పార్టీ శ్రేణులు, మహిళలు భారీగా హాజరయ్యారు. ఈ సభలో రాష్ట్ర అధ్యక్షులు గంగపూరం కిషన్‌రెడ్డి,రంగారెడ్డి జిల్లా అభ్యక్షులు బొక్కా నర్సింహ్మా రెడ్డి, మాజి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సి మోర్చ అధ్యక్షులు కొప్పు బాష,సీనియర్ నాయకులు తూళ్ళ వీరేందర్ గౌడ్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్, మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబయ్య, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు గంగపూరం కిషన్‌రెడ్డితో మాట్లాడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోది

హోం ఓటింగ్ పట్ల ప్రజలు సంతృప్తి

ఆదిభట్ల నవంబరు25,ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ఎన్నికల్లో 79.9 శాతం పోలింగ్ నమోదైయింది. ఇటువలే వెళ్లడైనా తుది జాబితా ప్రకారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం 3లక్షల 27వేల 589 మంది ఓటర్లు ఉన్నారు.గతంతో పోల్చుకుంటే 90వేలకు పైగా ఓటర్లు పెరిగారు.ఈసారి పోలింగ్ 100 శాతం సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాల్సిందిగా ఎలక్షన్ కమిటీ అధికారులు పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నం ,ఎల్బీనగర్ నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలలో 80సంవత్సరాలు పైబడిన వారికి దివ్యాంగులకు ఇంటి నుండి ఓటు వేసే అవకాశం కల్పించడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మొట్టమొదటిసారి దీని అమలు చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రక్రియ ఎంతోమందికి ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.కాగా హోం ఓటింగ్‌ను తక్కువ మంది మాత్రమే ఆసక్తి చూపినట్లు అధికారులు పేర్కొన్నారు.భవిష్యత్తులో చాలా మందికి ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

కెసిఆర్ తిన్న అవినీతి సొమ్మును కక్కిస్తాం

-కల్వకుంట్ల కుటుంబాన్ని జైలుకు పంపుతాం
-రానున్నది ఇందిరమ్మ రాజ్యమే
-ఆమనగల్లు బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ధ్వజం

ఆమనగల్లు, నవంబర్25, ప్రభాతవార్త:

ఆమనగల్లులో కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి, దోపిడిని బయటపెట్టి కల్వకుంట్ల కుటుంబాన్ని చెర్లపల్లి జైలుకు పంపుతామని టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని అవినీతి మయం చేసిన కేసీఆర్‌కు ప్రస్తుతం ఓటమి భయం పట్టుకుందని, డిసెంబర్ 3వ తారీఖున తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం ప్రభుత్వ కళాశాల మైదానంలో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో విజయభేరి సభ జరిగింది. సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాష్ట్ర పార్టీ ఇంఛార్జీ మణిక్ ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డితో పాటు పలువురులు పాల్గొని కాంగ్రేస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఈసంధర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జైలుకు పంపడం ఖాయమని, చర్లపల్లి జైలులో డబుల్ బెడ్‌రూంను మంజూరు చేస్తామన్నారు. కాంగ్రేస్ పాలనను విస్మరించిన కేసీఆర్‌కు దేశంలో, రాష్ట్రాభివృద్దిలో కాంగ్రేస్ ప్రభుత్వ పాలన మార్కును మరిచిపోయారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో దళిత, గిరిజన ప్రజలకు లక్షలాది ఎకరాల భూపంపిణి చేపట్టిందని రేవంత్‌రెడ్డి కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. నాగార్జున సాగర్, నెట్టంపాడు, శ్రీరామ్‌సాగర్ వంటి అనేక ప్రాజెక్టులు, విద్యుత్‌తోపాటు పేదల సంక్షేమానికి ఇందిరమ్మ అమలు చేసిన సంక్షేమాభివృద్ధి పథకాలను తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. సీఎం కేసీఆర్ పాలనలో అవినీతి, దోపిడి రాజ్యమేలిందని, కబ్జాలు తప్ప తెలంగాణకు చేసిందేమి లేదన్నారు. నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్‌గాంధీ పాలనతోపాటు కాంగ్రేస్ ప్రభుత్వాల పాలనలో ప్రజారంజక పాలన కొరకై అనేక సంస్కరణలు తీసుకువచ్చి పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. కాంగ్రేస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికి ప్రజలకు మేలైన సేవలందిస్తుంటే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి చోటుచేసుకుని భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని విమర్శించారు. పాలమూరు ఎంపీగా కేసీఆర్ ఏమి సాధించారో ప్రజలు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఎందుకు పూర్తి చేయలేకపోయరని ప్రశ్నించి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వెనుకబాటుతనానికి కేసీఆర్ వివక్షనే కారణంగా రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయరంగానికి పెద్దపీట వేసి అనేక పథకాలు అమలు చేసిన విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకోవాలని సూచించారు. కల్వకుర్తి గడ్డమీద కాంగ్రేస్ పార్టీ జెండాను ఎగురవేయాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామి తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో నెరవేర్చలేదని, అధికారంలోకి రాగానే తన కుటుంబ మేలు చూసుకున్నారు తప్ప ప్రజల మేలు మరిచిపోయారన్నారు. మోడీ-కేసీఆర్ కుమ్మక్కై ఎన్నికల ముందు రైతులకు రైతుబంధు వేస్తున్నారని, మరి దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు.

కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మల్లురవి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు చూసి ఆదరించండి : సిబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం నవంబర్ 25 ప్రభాతవార్త :

కాంగ్రేస్, బిజెపి పార్టీల నాయకులు ఈ రెండు పార్టీల నుంచి పోటి చేస్తున్న అభ్యర్థులు ఏమి మోహము పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని స్థానిక శాసన సభ్యురాలు కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి మంత్రి సబితాఇంద్రారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ది పనుల తప్ప ఈ రెండు పార్టీల నాయకులు మహేశ్వరం నియోజకవర్గానికి ప్రత్యేకంగా చేసిందంటు ఏమి లేదని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంటు ఒక ప్రధాన మంత్రిగా గత పది సంవత్సరాలుగా మోడీ మహేశ్వరం నియోజకవర్గానికి గాని, రంగారెడ్డి జిల్లా ప్రాంతానికి చేసింది ఏమిటో ప్రజలకు వివరించాలని మంత్రి సబితాఇంద్రారెడ్డి బిజెపి నాయకులకు సవాల్ చేశారు.అందేల శ్రీరాములు, కెఎల్ఆర్ ఇద్దరు అభ్య ర్థులు కూడా తన దరి దాపుల్లోకి కూడా రారని ఆమే జ్యోసం చేప్పారు. మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమే అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాద్‌రెడ్డి , రా ష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ్మ, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు వట్టెల మల్లేశ్ యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు సీనియర్ నాయకులు కూన యాదయ్య, మండల పరిషత్ అధ్యక్ష రాలు రాత్లావత్ సనితా అంద్యానాయక్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు అంగోత్ రాజునాయక్, మహేశ్వరం నియోజకవర్గం ఎస్టీసెల్ సబావత్‌లచ్చ నాయక్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కర్రెల్ల చంద్రయ్యముదిరాజు పోతర్ల అంబయ్య యాదవ్, కర్నాటి మనోహర్,ఎంఎ శమీర్,ఎన్ సుదీర్‌గౌడ్, ఎం నవీన్, ఎం శివమూర్తి, అదిల్, బాలయ్య, కె ప్రభాకర్, ఎస్ ఆనందము, ఎస్ సంజీవ, కంది రమేశ్, బి నర్సింహ్మాయాదవ్, రాఘవెందర్‌రెడ్డి, కాకి కుమా ర్‌ముదిరాజ్,కటికల శ్రీనివాస్ ముదిరాజ్,గిరిజన నాయకులు ఈశ్వర్‌నాయక్ సీతారాంనాయక్, వీరానాయక్, రవినాయక్, గోపాల్‌నా యక్, దేవుల నాయక్, మీనాజ్‌పటేల్ ,అజాం తదితరలు పాల్గోన్నారు.

రావులపల్లిలో పోలీసు బలగాల కవాతు

రావులపల్లి గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

కొడంగల్ నవంబర్ 25 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్ మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు.శనివారం సీఐ రాములు,ఎస్సై భరత్‌రెడ్డిల అధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు గ్రామంలోని ప్రధాన రహదారి మీదుగా కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రాములు మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునేందుకు నిర్వహిస్తున్న ఎన్నికల్లో స్వేచ్చాయుత వాతారణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి భయాందోళనలకు లోను కాకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే సీ విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల ముందు పందుల స్వైర విహారం

-విద్యార్థులకు ఇబ్బందులు

గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల ముందు చేతి పంపు దగ్గర పందుల స్వైర విహారం

కొడంగల్ రూరల్, నవంబరు 25 (ప్రభాతవార్త)ః

పాఠశాల ముందు పందుల స్వైర విహారంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ పాఠశాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందకపోవడంతో పాఠశాల ముందు ఉన్న చేతి పంపు నీరే విద్యార్థులకు దిక్కయింది. మధ్యాహ్నం భోజనం చేసే ముందు ప్లేట్లు కడిగేందుకు చేతి పంపు దగ్గరికి విద్యార్థులు వెళితే పందులు గుంపులు, గుంపులుగా అక్కడికి చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల సౌకర్యార్థ్యం పాఠశాలలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలి

- జిల్లా టియుటిఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 25, ప్రభాతవార్త

ప్రతి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోవటానికి అవకాశం కల్పించాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యు.విఠల్ లు జిల్లా కలెక్టర్‌ను కోరారు. శనివారం వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పక్కా జిల్లాలు నల్లగొండ, సూర్యాపేట్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలు, ఇతర జిల్లాలకు చెందిన వారు మేడ్చల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవటానికి ఆర్డర్ కాపిని, ఓటరు ఐడి కార్డును ఫామ్ నెంబరు 12తో పాటు ఇచ్చినా ఓటు వినియోగించుకోవటానికి ఆన్‌లైన్‌లో చెక్ చేసుకుంటే నాట్ సబ్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ రిక్వెస్ట్ అని చూపిస్తుందని అన్నారు. తాము మొదటి ట్రైనింగ్ దగ్గర ఇచ్చినా కూడ మాకు ఇలా ఎందుకు వస్తుందో అర్థం కావటం లేదని అన్నారు. మా ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. ఆర్ఓలతో వెరిఫై చేయించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు మేడ్చల్ జిల్లా టియుటిఎఫ్ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యు.విఠల్‌లు పేర్కొన్నారు.

జిల్లాలో రూ.58కోట్ల 48లక్షల నగదు స్వాధీనం

-గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ.43కోట్ల నగదు తిరిగి అప్పగింత
-మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 25, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ రూ.58కోట్ల 48లక్షలకు పైగా నగదు స్వాధీనం చేసుకోవటం జరిగిందని, జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ.43కోట్ల నగదు తిరిగి అప్పగించటం జరిగిందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగ 482కేసులు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగ జిల్లా వ్యాప్తంగ అనేక చోట్ల ప్రత్యేక నిఘా, తనిఖీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు జిల్లాలో తనిఖీలు నిర్వహించగ నగదు, ఆభరణాలు మొత్తం విలువ 58కోట్ల 48లక్షల62వేల రూపాయలు స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో రెండులక్షల పదిహేడు వేల డెబై మూడు లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు 1,114 కేసులు నమోదు జరిగినట్లు తెలిపారు. 487మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన వివరించారు. తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న 43కోట్ల రూపాయల నగదు తిరిగి అప్పగించామని, 482కేసులు కాగ జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల దృవపత్రాలు పరిశీలించి ఆధారాలు సరిగ్గా చూసి కేసులకు సంబంధించి 396కేసులకు సంబంధించి 43కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వటం జరిగిందన్నారు. రూ.50వేల కంటే ఎక్కువగ రూపాయలు తీసుకవెళ్లరాదని, తీసుకవెళ్తె ఆధారాలు ఉండాలని ఆయన సూచించారు. చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా కొనసాగుతుందని ఆయన వివరించారు.

బొమ్మరాసిపేట్ వైన్స్‌లో చోరీ

-మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లిన వైనం

శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త

బొమ్మరాసిపేట్ వైన్స్‌లో చోరీ జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసుల కథనం ప్రకారం బొమ్మరాసిపేట్ వైన్స్‌ను శుక్రవారం రాత్రి 10గంటలకు బంద్ చేసి తాళం వేసి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. శనివారం ఉదయం 6గంటల సమయంలో బొమ్మరాసిపేట్ శ్రీరేణుకాఎల్లమ్మ వైన్స్ షెటర్ ఓపెన్ చేసి ఉందని సమాచారం రాగ వెంటనే నిర్వాహకుడు నవీన్‌గౌడ్ అక్కడికి వెళ్లి చూసే సరికి వైన్స్ షెటర్ సగం వరకు తెరిచి ఉందన్నారు. లోపలికి వెళ్లి చూడగ 17వరకు మద్యం, వైన్,బీర్ బాటిల్స్ కనిపించటం లేదని గుర్తించారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మద్యం దొంగతనం చేసి ఉంటారని అన్నారు. దీంతో నిర్వాహకుడు నవీన్‌గౌడ్ శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు

-పామెన భీం భరత్

ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్

షాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేర్చుతామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట, ముద్దెంగూడ, సంకెపల్లి గూడ, గోపిగడ్డ గ్రామాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 4కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి అప్పటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు చేసింద న్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృతజ్ఞతగా సోనియాగాంధీకి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి కానుకగా ఇద్దామన్నారు. బీఆర్ఎస్ పాలన లో ఎలాం టి అభివృద్ధి జరగలేదన్నారు. చేతిగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానన్నారు. చేవెళ్ల నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడ తానన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, టీపీసీసీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్‌అలీ, నాయకులు రవీందర్, అక్తర్ పాష, పెంటారెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదయ్య, నర్సింలు, చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, చెన్నయ్య, యాదగిరి, బుచ్చ య్య, హైమద్‌అలీ, శ్రీనివాస్, నవీన్, గణేష్‌గౌడ్,సత్యనారాయణ, రవీందర్ నాయక్, రవి, ఆయా గ్రామాల పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో రసాబాస

-వర్గాలుగా వీడి ఆందోళన వ్యక్తం చేసిన వైనం

శామీర్‌పేటలో బిఆర్ఎస్ కురుమసంఘాల ఆత్మీయ సమ్మేళనంలో రసాబాస జరిగిన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిది నవంబరు 25, ప్రభాతవార్త

శామీర్‌పేటలోని సిలబ్రిటీ క్లబ్ ప్రాంతంలో జరిగిన బిఆర్ఎస్ కురుమసంఘం ఆత్మీయ సమ్మేళనం రసాబాసగ మారింది. శనివారం శామీర్‌పేటలోని సిలబ్రిటీలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు కోసం కురుమ సంఘం వారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ వారు కురుమ సంఘాల వారిలో విభేధాలు ఉండటంతో రసాబాసగ, బాహబాహిగ మారిందని తెలుస్తుంది. ఈ కురుమల సమావేశంలో జవహర్‌నగర్ మేయర్ కావ్య మాట్లాడుతూ కురుమ కులస్తులు మంత్రి మల్లారెడ్డికే ఓటు వేయాలని ఖచ్చితం చేయటంతో దీంతో కురుమ కులస్థులు ఆగ్రహానికి గురైన వారు ఆందోళనకు దిగారని సమాచారం. దీంతో ఉద్రిక్తత పరిస్థితికి చోటుచేసుకున్నట్లు తెలిసింది. కురుమ సంఘాలలో రెండు వర్గాల వారు ఒకరిపై ఒకరు కుర్చీలు వేసుకుంటూ దాడులు చేసుకున్నట్లు తెలిసింది. బిఆర్ఎస్ నాయకులు, కురుమసంఘల వర్గాలు ఉండటంతోనే ఆత్మీయ సమ్మేళనం రసాబాసగ మారటంతో ఈ విషయం చర్చనీయాంశంగ మారింది. మల్లారెడ్డి కళాశాల బస్సుల్లో కురుమలను ఆత్మీయ సమ్మేళనానికి తరలించినట్లు రసాబాసగ మారటంతో వారంత వెనుదిరిగినట్లు సమాచారం.

ఎన్నికల ఏర్పాట్లకు సన్నద్ధం

- ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంత రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త: ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సజనిస్పక్షపాతంగా,సమర్థంగా నిర్వహించేందుకు సన్నద్ధం చేసామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంత రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆర్డీఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని ఆయన కొరారు.ఎన్నికల సిబ్బందికి శిక్షణ కూడ పూర్తయ్యిందని చెప్పారు. 398 ఈవిఎంలు, 853 బీయాలు, 444 వివి ప్యాట్‌లను సిద్దం చేసినట్లు చెప్పారు. మొత్తం 343 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసామని..గుర్తించిన 285 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమారాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల బయట కూడ సిసి కెమరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలును లౌవ్ ద్వార జిల్లా ఎన్నికల అధికారి తోపాటు ఎన్నికల కమీషన్ విక్షిస్తారని చెప్పారు. మహళల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వాటిలో మహిళా సిబ్బంది విధులు నిర్వహిస్తారని చెప్పారు. వికలాంగుల కోసం లోయపల్లిలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఆదేవిదంగా తుయాంజాల్‌లో యువ ఓటర్లకోసం పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మొత్తం 26 సెక్టార్‌లల్లో 26 సెక్టార్ అధికారులుంటారని వారికి మెజిస్టీరియల్ అధికారాన్ని ఎన్నికల కమీషన్ ఇచ్చిందనని చెప్పారు. ఎన్నికల నిబంధనలకు మించి డబ్బు తరలింపు, ఇతరలకు సంబంధించి చేసిన 462 కేసులు చేసామని...అందుకు సంబంధించి రూ.11.72కోట్లు సీజ్ చేసినట్లు చెపాప్పరు.బంగారం సంబంధించి 7కేసులు,ఒక వెండి కేను, మధ్యం సంబంధించి 345 కేసులు గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించి 15 కేసులు నమోదు చేసినట్లు తయన తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, సర్వేలెన్స్ టీంలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయన్నారు. ఓటర్ స్లిప్పులు 95 శాతం పూర్తి చేసామన్నారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కోనసాగుతుందని చెప్పారు.

రోడు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొందుర్గు, నవంబర్ 25,

(ప్రభాతవార్త) :

మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్సై కృష్ణ తెలిపారు. స్థానిక ఎస్సై కృష్ణ కథనం ప్రకారం... జిల్లేడ్‌చౌదరిగూడెం మండలం పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పిట్ట సాయన్న (30) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి అందాజు 9.45 గంటల సమయంలో షాద్‌నగర్ నుంచి తన ద్విచక్రవాహనం పై తుమ్

కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే 6గ్యారెంటీల అమలు

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్

కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జగదీశ్వర్‌గౌడ్ ముమ్మర ప్రచారం

పిజెఆర్ స్టేడియంలో ప్రచారం
నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమని, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం కట్టబెట్టి సంక్షేమ యుగానికి నాంది పలుకాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చందానగర్‌లో భారీ రోడ్‌షో నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెరిపాటి జైపాల్, రఘునందన్‌రెడ్డిలతో కలిసి రోడ్‌షో ద్వారా ఎన్నికల ప్రచారం చేపట్టారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వడ్డెపల్లి ఎన్‌క్లేవ్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కాలనీవాసులను కోరారు. ఉదయం చందానగర్‌లోని పిజెఆర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అవినీతి బిఆర్ఎస్‌ను ఇంటికి పంపించి, సంక్షేమ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

బిఆర్ఎస్ ద్వారానే కూకట్‌పల్లిలో గణనీయంగా అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులే కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయని కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే కూకట్‌పల్లి ప్రాంతం గణనీయంగా అభివృద్ధి సాధించిందని మాధవరం పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి లోని పలు డివిజన్‌లలో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే కూకట్‌పల్లి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి సాధించిందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో మౌలిక సదుపాయాలతో పాటు రోడ్ల విస్తరణ, పార్కులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపడిందన్నారు. కూకట్‌పల్లి ప్రాంత ప్రజలు అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపిస్తే కూకట్‌పల్లి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి దిశవైపు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ గంధం చంద్రశేఖర్, కెపిహెచ్‌బికి చెందిన కళ్యాణి ఆధ్వర్యంలో 50మంది బిజెపి కార్యకర్తలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణారావు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అంజన్‌కుమార్ యాదవ్

అన్ని వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ మాత్రమే

ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్

ముషీరాబాద్.. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. శనివారం గాంధీనగర్‌లోని హరిహర కళాక్షేత్రంలో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సమేళనంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని, బ్రాహ్మణులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పీవీ నరసింహారావు వంటి బ్రాహ్మణ అగ్ర నేతను ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు. బ్రాహ్మణులకు అండగా ఉండే కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏసీపీ చంద్రమౌళి, ద్రోణం రాజు రవికుమార్, సి.ఎల్.నరసింహారావు, ఆకెళ్ల రవికుమార్, జి.నిర్మలాదేవి, అయ్యగారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్

తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం అంజన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప తెలంగాణ అమర వీరుల ఆకాంక్షలు నెరవేరవని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎక్కడా న్యాయం జరగటం లేదని, కాంగ్రెస్ పార్టీ వస్తే పేదల బతుకులు బాగుపడతాయని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఐక్యంగా పనిచేద్దా మని పి లుపునిచ్చారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో లింగాల శ్రీకాంత్, సీహెచ్ మహేందర్, శ్యాంసుందర్, ఏ.శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

నా బలం, బలగం అంతా రాజేంద్రనగర్ ప్రజలే : ప్రకాశ్‌గౌడ్

పగటి కలలు కంటున్న ప్రతిపక్ష పార్టీల నేతలు

అభివృద్ధిని చూసి అండగా నిలబడుతున్న జనం

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త : నా బలం, బలగం అంతా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలేనని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జోరుగా ప్రచారం, రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పతకాలకు ఆకర్షితులై బిజెపి, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పతకాలను ఇచ్చామని, ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మీషాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, రైతు బంధు, రైతు భీమా, ఇంటింటికి సురక్షితమైన మంచినీటి సరఫరా వంటివి ప్రతీ కుటుంబానికి చేరాయన్నారు. సంక్షేమ ఫలాలు పొందిన ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకే గుద్దుతామని డిసైడ్ అయ్యారని తెలిపారు. ఇన్నాళ్లు ఇళ్లల్లో పడుకున్న ప్రతిపక్ష పార్టీలు, ఓట్ల బిక్షగాళ్లు ఇప్పుడు వచ్చి మాకే ఓట్లేయాలని అడిగితే ప్రజలు ఎలా నమ్ముతారని, ఏనాడైనా ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలని ధర్నాలు చేశారా? ఉద్యమాలు చేశారా? ఎలా వీరికి ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. ఈ ప్రచారంలో సీనియర్ నేతలు తలారి మల్లేష్, పి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.నర్సిహ్మా, కె.రామకృష్ణారెడ్డి బండ్లగూడ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు చంద్రశేఖర్, పద్మ, సంతోషిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి యాదవ్, లతాగౌడ్, మాలతీ నాగరాజు, సాగర్‌గౌడ్, అస్లాం, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, అరుణజ్యోతి, ఉషారాణి, సునీత గణేష్, విజిత ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి

రోడ్‌షోలో పాల్గొన్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, నవంబర్ 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ నుండి పెద్దఎత్తున 500 మందితో బైక్ ర్యాలీ రోడ్‌షోను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రారంభించారు. కౌలస్య కాలనీ మీదుగా బాచుపల్లి అంబేద్కర్ కాలనీ వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి తెలపాలని కోరారు. మీ సమస్యలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాజీవ్‌గాంధీ నగర్ మీదుగా సాయినగర్ కాలనీ చేరుకుని అక్కడ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : జంపనప్రతాప్

కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీగణేష్ విజయం సాధించాలని అమ్మవారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. 1వ వార్డు బోయిన్‌పల్లిలో ప్ర సిద్ధిగాంచిన ఏడుగుళ్ల దుర్గా భవానీ ఆలయ 75వ వారి క్షేత్ర స్థవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేశ్, మీనా భాస్కర్, ముఖేశ్, విఠలయ్య పాల్గొన్నారు. అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జంపనప్రతాప్ ప్రారంభించారు.

కెసిఆర్ కల్లబొల్లి మాటలు నమ్మేవారు లేరు

మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలని

ప్రజలు కోరుకుంటున్నారు : బండి రమేష్

ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్

మూసాపేట, నవంబర్ 25, ప్రభాతవార్త : మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అని ప్రజలు అంటున్నారని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం బాలాజీనగర్ డివిజన్‌లో బండి రమేష్ పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం తెలంగాణ ఏర్పడటానికి దారితీసిన అతి ముఖ్యమైన కారణాలలో ఒకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగమైన ఇతర ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధిని అందించాల్సిన అవసరం అభివృద్ధి అంతా హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమైందన్న భావన తెలంగాణగా మారిన జిల్లాల్లో బలంగా, విస్తృతంగా ఉండేదన్నారు. హైదరాబాద్ నగరంలో 1960ల నాటికే ప్రభుత్వ పెట్టుబడులు భారీగా లాభపడ్డాయి. ఇది 1980ల చివరలో ప్రైవేట్ పెట్టుబడి వృద్ధిని ప్రేరేపించింది. కొత్త రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, పెట్టుబడులు, ఉపాధిలో అత్యధిక పెరుగుదల హైదరాబాద్, చుట్ట ప్రక్కల 2004-2009 కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఔటర్ రింగ్‌రోడ్ అంచుకు మాత్రమే పరిమితమైంది. కెసిఆర్, కెటిఆర్‌లు తెరపైకి రాకముందే హైదరాబాద్‌ను ఐటీ గమ్యస్థానంగా మార్చేందుకు పునాదులుపడ్డాయన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ అధినేత తల్లి సోనియా గాంధీ ఇచ్చిన మేనిఫెస్టో ఇది మా హామీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రాజ్‌పుత్, లక్ష్మణ్, ప్రకాస్, నర్సిహా, యూత్ నాయకులు, మహిళల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రధాత కెపి వివేకానందకు మద్దతు

వివేకానందకు మద్దతు తెలుపుతున్న సంఘం సభ్యులు

పేట్‌బషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో గత తొమ్మిదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి మద్దతుగా బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కెపి వివేకానంద అభ్యర్థిత్వానికి బలపరుస్తూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నంబర్‌పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయానందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు మహేంద్ర గుప్తా, ప్రధాన కార్యదర్శి మైలాపురం కృష్ణయ్య గుప్తా, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్‌శెట్టి, పాండు గుప్తా, బలరాంశెట్టి గుప్తా, అశోక్ కుమార్ గుప్తా, నరసింహులు గుప్తా, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అందరూ మద్దతు పలకాలి : ఎమ్మెల్యే కెపి వివేకానంద

129 సూరారం డివిజన్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద హాజరయ్యారు. శ్రీరామ్ కాలనీకి చెందిన కె.శివరాం రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50మంది యువకులు ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చెకిత్, తెజేష్, నితిన్, వసంత్, సంతోష్, గణేస్, వినయ్, ప్రేమ్, అజయ్, నితిన్‌రెడ్డి, రాకేష్, సాకేత్, చైతన్య, అక్షయ్, వంశీ, శివ, ధీరజ్, శశాంకలతోపాటు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికిన సోషలిస్టు పార్టీ

సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తం

సైఫాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త: దోపిడి, మనువాద, ప్రజా వ్యతిరేక, నియంత పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎంలను అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) రాష్ట్ర కార్యవర్గం ప్రకటించింది. ఈ మేరకు శనివారం నాడిక్కడ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గం అత్యవసరంగా సమావేశమై పై నిర్ణయిం తీసుకుందని పార్టీ ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం చెప్పారు. ఈ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ డబ్బు లు, మద్యం పంచకుండా ఎన్నికల్లో గెలవాలని ఆయన సవాల్ విసిరారు. కామారెడ్డి, గజ్వేల్ నియోజక వర్గాల్లో పోటి చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం ఓటుకు పదివేలు ఇస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ రకంగా ఓట్లును వ్యాపారంగా చేయడం ఇదేక్కడి ప్రజాస్వామ్యమని, ప్రజాస్వామ్యం పేరు చెప్పుకునే అర్హత ఈ పార్టీలకు లేదని స్పష్టం చేశారు. డబ్బు, మద్యం పంపిణీ రాజకీయాలపై ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ సరైన స్పందన చూపించడం లేదని ప్రేక్షక పాత్ర వహిస్తున్నదన్నారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే ఎన్నికల వ్యవస్థ కుప్పకూలడానికి ఎన్నికల కమిషన్‌యే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఎన్నికల్లో డబ్బులు, మద్యం పంపిణీ చేయడం లేదని, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు తెలంగాణ అమర వీరుల స్థూపం వద్దగాని, అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రమాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

డిబిపి అభ్యర్థులకే మాలమహానాడు మద్దతు

మాలమహానాడు జాతీయాధ్యక్షుడు డా. వి.ఎల్.రాజు

డిబిపి జాతీయాధ్యక్షుడు కృష్ణస్వరూప్‌కు తమ మద్దతు తెలుపుతున్న మాలమహానాడు అధినేతలు రాజు, విజయ్‌కుమార్, రావు తదితరులు

నాంపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ డిబిపి అభ్యర్థులకే మాలమహానాడు జాతీయాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది డా. వి.ఎల్.రాజు, ఉపాధ్యక్షుడు జె.విజయకుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జె.ఎన్.రావులు డిబిపి వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్‌ను తమ సంపూర్ణ మద్దతును తెలిపి, గత పాతికేళ్లుగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బలమైన గళం వినిపిస్తున్నందుకు మాలలు కృష్ణస్వరూప్‌కు మద్దతుగా ఉన్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాలల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన దోపిడీ కులాల పార్టీలకు వ్యతిరేకంగా పెద్దయెత్తున పోరాటం చేస్తామని మాలమహానాడు నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా వడ్లమూరి కృష్ణస్వరూప్ దళిత విచ్ఛిన్నం చర్యలకు వ్యతిరేకంగా, దళితుల రాజ్యాధికారం సాధన కోసం డిబిపి రాజకీయ పోరాటం చేస్తుందని తమకు మద్దతు తెలిపిన మాలమహానాడు అధినేతలకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు ఎం.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాధి పేదలకు అత్యుత్తమ బహుమతి: అనీష్‌కుమార్ శర్మ

వివిధ పనిముట్లు అందుకున్న చిరువ్యాపారులు

హైదరాబాద్, నవంబర్ 25,ప్రభాతవార్త: జీవనోపాధి అనేది ఎవరికైనా ఇవ్వగలిగే అత్యుత్తమ బహుమతి అని గ్రాండ్ లాడ్జ్ ఆఫ్ ఇండియా గ్రాండ్ మాస్టర్ ప్రీమేసన్స్ హెడ్ అనీష్‌కుమార్ శర్మ అన్నారు. ఈమేరకు బారాదరిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ వృత్తులనుంచి వచ్చిన చిరువ్యాపారులకు, వృత్తిదారులకు, మెరుగైన సంపాదన కోసం పనిముట్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న 683మందిలో ఉద్యోగానికి సరైన సాధనాలు లేని 50మంది ప్రతిభావంతులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అందులో ముఖ్యంగా టిఫిన్‌సెంటర్ మెటీరియల్, ఐరన్ బాక్సులు, కుట్టుమిషన్లు, పికో మెషిన్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, స్కూటర్ మెకానిక్‌లు, బార్బర్, దోబీలకు పనిముట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో మెసోనిక్ ప్రముఖులు,సభ్యులు జానకి రామ్‌శర్మ, పిఎస్ మూర్తి, రాఖీకంకారి తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో టాప్‌గేర్‌లో కొనసాగుతున్న తోకల ప్రచారం

- **తోకలకు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న జనం**
- **భారీ రోడ్‌షోలతో ఆకట్టుకుంటున్న తోకల**

నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త : రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి టాప్‌గేర్‌లో ప్రచారం చేస్తున్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో వ్యూహం ప్రకారం ప్రచారంను నడిపిస్తున్నాడు. బిజెపి శ్రేణులు, ఎమ్మార్పీఎస్, జనసేన శ్రేణుల అంద రూ కలిసి ప్రత్యర్థులైన బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చుక్కలు చూపిస్తున్నారు. గండిపేట్, రాజేంద్రనగర్ సర్కిల్, శంషాబాద్ మండలాల పరిధుల్లో ఇప్పటికే నాలుగైదు సార్లు ఇంటింటి ప్రచారంతో పాటు భారీ రోడ్‌షోలు చేసి ప్రజల మనస్సులలో తిష్ట వేశారు. 15.ఏళ్లలో బిఆర్ఎస్ ఏమీ చేయలేదని, తనకు అవకా శం కల్పిస్తే చేసే అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ, ప్రత్య ర్థులను తికమకపెడుతున్నారు. అమిత్‌షా భారీ రోడ్‌షోతో ఒక్కసారిగా తోకల మైలేజ్ పెరిగిపోయింది.

ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏర్పాటుపై హర్షం : ప్రధాన మంత్రి మోదీ ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించడం పట్ల శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల మాదిగల రిజర్వేషన్ కలను నెరవేర్చేందుకు మోదీ కీలక ముందడుగు వేయడం సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం మోదీ చర్యలు తీసుకుంటున్నారని, ఇప్పుడు మాదిగలంతా మోదీకి అండగా నిలువాలని తోకల శ్రీని వాస్‌రెడ్డి కోరారు. రాజేంద్రనగర్, నార్సింగి, పుప్పాలగూడ ప్రాంతాలకు చెందిన గేటెడ్ కమ్యూ నిటీ, అపార్టుమెంట్ల ప్రజలతో సమావేశం అయ్యి, వారి ఇబ్బందులు తెలుసుకున్నానని, ఎన్నికల అనంతరం పరిష్కరిస్తానని తెలిపారు. మైలార్‌దేవుపల్లిలో రెండుమార్లు కార్పొరేటర్‌గా ఎంపికై రూ.103 కోట్లను తీసుకు వచ్చి అభివృద్ధి చేశానని, ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తానని, కమలం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీ ఇవ్వాలని తోకల కోరారు.

ప్రతిఒక్కరూ ఓటు వాక్కు వినియోగించుకోవాలి

రీజెన్సీ విద్యార్థుల అవగాహన రన్

హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలంటూ హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని రీజెన్సీ కాలేజీ ఆఫ్ కలనరీ ఆర్ట్ అండ్ మేనేజ్‌మెంట్ ఓటు అవగాహన రన్‌ను నిర్వహించింది. ఇందులో పెద్ద ఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నగరంలోని బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో యువతకు, విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించారు. ఓటు అనేది మనజీవితాలను మార్చే ఆయుధమని.. ఎన్నికల్లో ఓటు ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మేము ఓటు వేస్తున్నాం ..మీరు ఓటు వినియోగంచుకోవాలని ప్రజలను కోరారు.

విద్యార్థుల ఉన్నతికి ప్రోత్సాహం అవసరం : డా.బి లక్ష్మీకాంతం

వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన

హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నతస్థానానికి ఎదగడానికి ప్రోత్సాహం అవసరమని డా.బి లక్ష్మీకాంతం అన్నారు. ఈమేరకు శనివారం దిక్రీక్ ప్లానేట్ స్కూల్ ఆర్బిట్ క్యాంపస్ ఆవరణంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.దీనికి దీనికి లక్ష్మీకాంతంతోపాటు విద్యాసంస్థల చైర్మన్ బొల్లినేని శినయ్య, వైస్ చైర్మన్ పాండురంగాచారి, ఫౌండర్ డైరెక్టర్ ఈదులగంటి ప్రసాద్ హెడ్ జయశ్రీనాయర్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి లక్ష్మీకాంతం విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించి కార్య

ఇబ్రహీంపట్నం గడ్డపై గెలిచేది మల్‌రెడ్డి రంగారెడ్డి

-ఉప సర్పంచ్ నక్క మహేందర్ యాదవ్

అయ్యవారిగూడ గ్రామంలో ఉప సర్పంచ్ నక్క మహేందర్ యాదవ్,వార్డు సభ్యులు గ్రామస్థులు

యాచారం నవంబరు25,ప్రభాతవార్త :

ప్రజల మనసుల్లో కాంగ్రెస్ గెలవాలని ధృడ సంకల్పంతో ఉన్నారని అయ్యగారి గూడెం ఉప సర్పంచ్ నక్క మహేందర్ యాదవ్ పేర్కొన్నారు.శనివారం యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలంటూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు.నాయకులు కార్యకర్తలు, వార్డు సభ్యులు భారీ ఎత్తున ఇంటింటా తిరిగి ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ కెసిఆర్ చేస్తున్న దురహంకారం గురించి తెలుపుతూ ప్రజలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో పొలమోని జంగయ్య,వెంకటయ్య,సామ రమేష్,గౌర రాజు,నక్క శివ తదితరులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో కాంగ్రెస్ పార్టీ ప్రచార ర్యాలీ

నందివనపర్తిలో భారీగా ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు

యాచారం నవంబరు25,ప్రభాతవార్త :

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నెర్రె శ్రీశైలం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి శనివారం ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటాని ప్రజలందరూ మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం స్వచ్ఛందంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.నందివనపర్తి గ్రామంలో ప్రజలంతా చైతన్యవంతమై మార్పు కోసం మల్‌రెడ్డి వైపు ఉన్నారని కాంగ్రెస్ గెలుస్తుందని గ్రామంలో అధిక మెజార్టీకి కృషి చేస్తున్నామని దీమా వ్యక్తం చేశారు.మార్పు కోరే వారందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని గెలిపే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముక్తల యాదయ్య గౌడ్,మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నేర్ర భాష,సత్యనారాయణ రెడ్డి, ఎండి సాజిద్,ఎండి షాహెద్,సల్తాన్ శేఖర్,ముచర్ల యాదగిరి,సామ మధు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల వద్దకు డెమో ఈవీఎం మిషన్

ఆదిభట్ల నవంబరు25,ప్రభాతవార్త

తెలంగాణలో ఎన్నికల ప్రచార గడువు మరోమూడు రోజులే ఉండడంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని వివిధ పార్టీల కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తూ డెమో ఈవీఎం మిషన్లను చూయించి సీరియల్ నెంబర్లను ,పార్టీ గుర్తులపై అవగాహన కల్పిస్తున్నారు.మహిళ కార్యకర్తలు బొట్టు పెట్టి మాకే ఓటే యాలంటూ అభ్యర్థిస్తున్నారు.తమ నాయకుడు గెలుపు కోసం గుళ్లలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

అప్పోజిగూడలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య

మొయినాబాద్, నవంబర్ 25 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దని, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిగ్గా కరెంటు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. యాదయ్య మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. శనివారం మండల పరిధిలోని అప్పోజిగూడ, చిలుకూరు, ఎన్కేపల్లి, అమ్డాపూర్, కాశీంబౌలి, శ్రీరాంనగర్, వెంకటాపూర్, హిమాయత్‌నగర్, గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆచరణలో అమలు కాని వాగ్దానాలను చేస్తోందని అన్నారు. కర్ణాటక రాష్ట్ర రైతులు బిఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహిస్తున్నారంటే తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు అదే నిదర్శనమని అన్నారు. ఉచితవిద్యుత్ అందించడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి, నిరుద్యోగులసభకు తరలిన ఎన్ఎస్‌యుఐ నాయకులు

ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా తూంకుంటలో శనివారం జరిగిన విద్యార్థి, నిరుద్యోగుల సభకు ఘట్‌కేసర్ మండలం నుంచి ఎన్ఎస్‌యుఐ నాయకులు తరలివెళ్లారు. శామీర్‌పేట్ మండలం తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన విద్యార్థి, నిరుద్యోగుల సభలో ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షులు నిరాజ్‌కుందన్, రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మండలం నుంచి ఎన్ఎస్‌యుఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీనాయక్, మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు చందుపట్ల సాయిచరణ్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు ఓఆర్ఆర్ మీదుగా తూంకుంటకు తరలివెళ్లారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు ఉద్యోగాలు, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు కార్తీక్, నాగరాజు, రాకేశ్, ప్రసాద్, వినోద్, కరుణాకర్ తదితరులు తరలివెళ్లారు.

ఘట్‌కేసర్ నుంచి తరలివెళ్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

తెలంగాణలో ముస్లింలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండ

-రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పిలుపు

చేవెళ్ళ, నవంబర్ 25, ప్రభాతవార్త

తెలంగాణలో ముస్లింలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటూ ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్‌లను సిఎం కెసిఆర్ ప్రభుత్తమే కల్పించిందని, ఎన్నికల్లో కారుకు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ళ బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యని గెలిపించాలి రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పిలుపునిచ్చారు.చేవెళ్ల మండల కేంద్రం లోని కెజిఆర్ గార్డెన్‌లో చేవెళ్ల అసేంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కార్తీక్‌రెడ్డి,చేవెళ్ళ బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యతో కలిసి మైనార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ కాల రహేతో..దిల్ వాలే హయే..కాలే యాదయ్య నల్ల గుంటే మనసు మాత్రం వెన్నలాగా ఉందన్నారు. ఎవరు ఎది అడిగిన కాదు అనకుండా అభివృద్ధి చేయడమే తన కర్తవ్యంగా బారిస్తారన్నారు. దేశంలో ఎవరు చేయని పనులను సిఎం కెసిఆర్ చేస్తున్నారని, గాంధీ తరువాత కెసిఆర్ మరో గాంధీలాగా రాష్ట్రంను సాధించడంమే కాకుండా అభివృద్ధి చేస్తున్నారన్నారు. మైనార్టీలకు రూ.12000 కోట్లను బడ్జెట్‌ను కేటాయించారన్నారు. మస్లీం కోసం షాదీ ముబారక్ కోసం రూ.2300 కొట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మైనార్టీలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ,వైస్ ఎంపిపి శివప్రసాద్, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, విజయభాస్కర్‌రెడ్డి,ఖానాపూర్ ఎంపిటిసి వాసవి నారాయణ,బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచులు జాంగిర్, నరహరిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జంగారెడ్డి,మాజిక్యరెడ్డి, సురేందర్,బీమయ్య, వెంకటేశంగుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు క్రిష్ణారెడ్డి,కావడి తిరుపతిరెడ్డి, జూకన్నగారి జైపాల్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, రాంరెడ్డి, ఎంఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, బ్యాగరి నర్సింలు, మంగళి యాదగిరి, దండు సత్యనారాయణ, గుత్తి మల్లేష్, ఓగ్గు హరిష్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలోని కెజిఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ

జయరాంరెడ్డిని కలిసిన వజ్రేశ్‌యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 25, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే ప్రముఖ వ్యాపార వేత్త, మేడ్చల్ నియోజకవర్గంలో సామాజిక సేవా తత్పరుడు ఐలేని జయరాంరెడ్డిని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మర్యాదపూర్వకంగ కలిసి కాంగ్రెస్ గెలుపునకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. శనివారం మేడ్చల్ జిల్లా కీసరలోని ఆయన జయరాంరెడ్డిని ఫామ్‌హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్కైలాబ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కలిశారు. రాష్ట్రంలోనే ప్రముఖ పారిశ్రామిక, వ్యాపారవేత్తగ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐలేని జయరాంరెడ్డిగా ప్రజల్లో ఉన్నారని అన్నారు. ఐలేని జయరాంరెడ్డి ప్రముఖ పారిశ్రామిక వేత్తగ రాణిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో జయరాంరెడ్డికి మంచి ప్రజాదరణ ఉందని అన్నారు. స్వయం కృషి స్వచ్ఛంధ సంస్థ ద్వారా దివ్యాంగులకు, మానసిక వ్యాధిగ్రస్తులకు, చిన్నారులకు అనేక సంవత్సరాలుగ ఉచితంగ సేవలు అందిస్తున్నారని అన్నారు. ఎన్నికల తేదీ సమీపిస్తుండటంతో మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ జయరాంరెడ్డిని కలవటం నియోజకవర్గ పరిధిలోనే చర్చనీయాంశంగ మారింది. జయరాంరెడ్డి మద్దతు కాంగ్రెస్‌కు విజయాన్ని చేకూర్చే అవకాశం ఉన్న నేపథ్యంలో దీంతో మేడ్చల్‌లో బిఆర్ఎస్ అభ్యర్థికి గట్టి షాక్ తగులనుందని పేర్కొన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్త,సేవాతత్పరుడు ఐలేని జయరాంరెడ్డిని కలిసిన మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ కలిసి మద్దతు కోరిన దృశ్యం

ఆయనతో పాటు దీనిలో మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌తో పాటు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్కైలాబ్‌రెడ్డి కూడ పాల్గొని కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు పలికి విజయానికి కృషి చేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ పెరిగిందని, ఓటర్లు కూడ మార్పును కోరుతున్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించానికి ఆదరిస్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు.

బలగమే బలం..

-అనుచరులను నమ్మలేకపోతున్నఅభ్యర్థులు

-కుటుంబసభ్యులు, బంధువులతోనే అన్నిపనులు

-లావాదేవీలు, ఖర్చు వ్యూహా ప్రతివ్యూహాలు బాద్యత వారికే

-పోల్ మేనేజ్‌మెంట్‌పైనా ప్రణాళికలు

హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త:

నగరంలోని ఓప్రధాన పార్టీ అభ్యర్థి తరనపున వారి కుటుంబసభ్యులు, బంధుగణమే అన్న చూసుకుంటుంది. వీరు చెప్పిన ప్రకారమే పోల్ మేనేజ్‌మెంట్ జరుగుతుంది. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుంది. లోటుపాట్లు ఎక్కడొచ్చాయి. పార్టీ ఎక్కడ బలహీనంగా ఉంది. అలకలు ఎక్కడెక్కడ ఉన్నాయి. వారిని ఎలా బుజ్జగించాలి వంటి బాధ్యతలు చూసుకుంటున్నారు.అలాగే మరో ప్రధాన పార్టీ అభ్యర్థి పోల్ మేనేజ్‌మెంట్ పక్కా నిర్వహించేలా తన పిల్లలు, అల్లుళ్లు దగ్గరి బంధువులకు ప్రధాన బాధ్యత అప్పగించారు. ప్రచార ఖర్చులు, కార్యకర్తలు చేజారిపోకుండా ఉండేందుకు ద్వీతీయ శ్రేణి నాయకులకు అవసరమైన డబ్బులు, ఇతర ఖర్చుబాధ్యత వీరే చూసుకుంటున్నారు,

ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో ఇంకో ప్రధానపార్టీ అభ్యర్థి కూడ తన సతీమణి, వారి సోదరులు,బామ్మర్దులను రంగంలోకి దింపారు. గతంలో జరిగిన పొరపాట్లకు తావివ్వకుండా పోల్ మేనేజ్‌మెంట్ పక్కాగా జరిగేలా వీరు ప్రణాళికలు సిద్దం చేయడంలో నిమగ్నమయ్యారు. ఇలా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ముఖ్యంగా ఖర్చు అదుపు తప్పకుండా అనవరసర ఖర్చును నిరోధించేందుకు అనివార్యంగా వీరిని రంగంలోకు దింపుతున్నారు. ఎన్నికల సమయంలో ఎవరిని నమ్మాలో ..ఎవరని నమ్మకూడదో అర్థం కాని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అభ్యర్థులు ఈసారి వారి కుటుంబసభ్యులు ,బంధువులను రంగంలోకి దింపారు. కీలకమైన బాధ్యతలన్నీ వారికే అప్పగించారు. డబ్బు, ప్యాకేజీలు, కోవర్టు ఆపరేషన్లు, మారుతున్న సమీకరణాలతో లావాదేవీలు, చర్చలు, నిధుల సమీకరణ, ఖర్చు వ్యూహ ప్రతివ్యూహాలు అన్నీ వీరే చూసుకుంటున్నారు.

ప్రత్యర్థుల వ్యవహారాలపైనా..

ఓటర్లను అతమకు అనుకూలంగా మార్చుకునేందుకు,ముఖ్యమైన కార్యకలాపాలను పక్కా కొనసాగించేందుకు, ప్రత్యర్థుల వ్యవహారాలపైనా దృష్టిపెడుతున్నారు. ఎత్తులు, పైఎత్తులు వేసుకుంటూ ముందుకు కదులుతున్నారు. మరోవైపు ఏవర్గం ఓట్లు ఎటువైపు ఉన్నాయి. .ఆయా ఓట్లు ఏవిధంగా నమోదయ్యే అవాకాశముంది.. చీలిపోతాయా అనే విషయాలపైనా అభ్యర్థుల తరపున వారి కుటుంబ సభ్యులు, బంధువులు లెక్కలు వేసుకుంటున్నారు. వీటితోపాటు డివిజన్, వార్డు ,పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాను తీసుకుంటున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాను దగ్గర ఉంచుకుని ఒక్కో ఓటరు వివరాలను ఆరా తీస్తున్నారు. ఫోన్‌నెంబర్లు సేకరించి వారికి ఫోన్ చేస్తూ పోలింగ్ రోజు తమపార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

ఏం కావాలి..ఏం చేయాలి..

ఓవైపు ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారం హోరాహోరీగా కొనసాగుతుం డగా.. మరోవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇప్పటివరకు ఏం చేశారు..ఇక ముందు ఏం చేస్తారు..తమకేంటి ప్రయోజనం వంటి ప్రశ్నలు ఓటర్లనుంచి వస్తుండటంతో వారిని ఎలాగైనా ప్రసన్నం చేసుకునేలా పార్టీల్లోని ప్రధాన నేతలు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మీకాలనీకి ఏంకావాలి..ఎలాంటి పనులు అవసరం ఉందో జాబితాను తయారు చేసి ఇవ్వండి. .అభ్యర్థి గెలిచిన వెంటనే పనులు చేసి పెట్టేబాధ్యత మేమే చూసుకుంటామని వారి ఓట్లు రాబట్టేందుకు అభ్యర్థుల తరపున పార్టీల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించే నేతలు హామీ ఇవ్వడంతోపాటు మందు,విందు పార్టీలు ఏర్పాటు చేస్తున్నారు.

కోర్టు ఆవరణలో శిక్షణ కార్యక్రమం

సంగారెడ్డి టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకరరావు అధ్యక్షతన జిల్లా న్యాయ ఏవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంతరావు ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ న్యాయవాదులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్‌రావు మాట్లాడుతూ జునినైల్ జస్టీస్ చట్టం, పిడిసిఎస్ఓ చట్టం, గృహ హింస చట్టం, వరకట్నం నిషేద చట్టం, బాల్య వివాహాల నిషేద చట్టం, న్యాయ సేవాధికార సంస్థ నందు లభించే ఉచిత సేవలపై వివరిస్తూ శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పారా లీటల్ వాలంటీర్లకు కార్డులను పంపిణి చేశారు. కార్యక్రమంలో మొదటి, మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి సుదర్శన్, జి సునీత రవీంద్రారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జీం రాధాకిష్టాహౌహన్, న్యాయమూర్తులు, న్యాయవాదులు శాలినీ, లక్ష్మణచారి, అనిత, తేజశ్రీ, విఠల్‌రెడ్డి, గౌతమి, బుచ్చయ్య,పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు గుడ్‌పల్లిలో సిద్దాపీర్ దర్గా ఉర్సు

జహీరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:

ఈ నెల 26న మొగుడంపల్లి మండలంలోని గుడ్‌పల్లి గ్రామంలోని సిద్దా పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు దుర్గాను ముస్తాబు చేసినట్లు ఉత్సవ కమిటి నిర్వాహకులు దర్గా ముత్తప్లి ముష్టి సయ్యద్ మోహినోద్దిన్ ఖాద్రి తెలిపారు. ఆదివారం సాయంత్రం జాల్సా, అన్నదానం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి 9 గంటలకు ఖవలి ఉస్తాదులచే ఖవాలి కార్యక్రమం ఉంటందన్నరు. ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనేందుకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

-గృహ కార్మికులతో సిఈఓ ఎల్లయ్య

సంగారెడ్డి టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ కార్యనిర్వాహణ అధికారి ఎల్లయ్య సూచించారు. మెడ్వన్, యండివై, యాఫ్, యమ్ యస్ఐఐ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని మెడవిన్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎల్లయ్య మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును విధిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అమూల్యమైన ఓటును డబ్బులకు, మధ్యంకు అమ్ముకోకుండా నిజాయితీగా ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూనియన్‌లోని ఉన్న ప్రతి ఓటరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిడబ్లూసి సభ్యులు వెంకటేశం, గృహ కార్మికులు, మేడ్వాన్ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల సాగేలా సహకరించాలి

-రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం అయిన జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 25, ప్రభాతవార్త:

ఈ నెల 30న జిల్లాలోని 5 శాసన సభ స్థానాల్లో జరుగనున్న ఎన్నికలను పారదర్శకంగా సాగేలా రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు తమ వంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీల నాయకులకు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ఎన్నికల రోజు పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు ఎన్నికల కమీషన్ నిబంధనలను విధిగా పాటించాలన్నారు. పోలింగ్ బూత్ నుంచి 200 మీటర్ల పరిధిలో ఎలాంటి ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకునేలా చైతన్య పర్చాలన్నారు. ఎన్నికల అధికారులకు తమ వంతు సహకరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ నగేష్, ఎన్నికల విభాగపు అధికారి దశరథ్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జప్తు చేసిన నిధుల విడుదల : జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి మున్సిపాలటీ, నవంబరు 25, ప్రభాతవార్త: 50వేల రూపాయలకు మించి ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తుండగా సీజ్ చేసిన నగదును విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చాక జిల్లా వ్యాప్తంగా 168 కేసులలో 5 కోట్ల 5లక్షల 68వేల 962 రూపాయలను జప్తు చేయడం జరిగిందన్నారు.168 కేసులలో జప్తు చేసిన నగదుకు సంబంధించి 157 కేసులలో తగు ఆధారాలు ధాఖాలు చేయడంతో 3కోట్ల 40లక్షల 46వేల 738 రూపాయలను విడుదల చేశామన్నారు. 11కేసులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించనందున 1 కోటి 65లక్షల 22వేల 224 రూపాయలను విడుదల చేయలేదని కలెక్టర్ శరత్ వివరించారు. సరైన ఆధారాలను జిల్లా గ్రీవిన్స్ కమిటిలో సమర్పించి తమ నగదును తీసుకోవాలని సంబందితులకు కలెక్టర్ సూచించారు.

వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం

- కాంగ్రెస్ 6 గ్యారెంటీల అమలు

ఎన్ఎఫ్‌సీనగర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీల పథకాలను అమలు చేస్తుందని ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీ నగర్‌లో శనివారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఓటింగ్ బ్యాలెట్ ఈవీఎంపై చేతి గుర్తును నొక్కి చూపిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా నాయకులు 6 గ్యారెంటీల పథకాల కరపత్రాలను ఓటర్లకు చూపిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈనెల 30 జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి వజ్రేశ్‌యాదవ్‌కు ఓటు వేసి అవినీతి, నియంత, కుటుంబపాలనకు చరమగీతి పలకాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చల్లా శోభారాణి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, బీవీ రవి, చిత్తరంజన్‌రెడ్డి, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

సంస్కృతి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న హనీవెల్ డైరక్టర్ సురేశ్

ఘట్‌కేసర్, నవంబర్ 25, ప్రభాతవార్త:

విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని హనీవెల్ కంపెనీల డైరక్టర్ సురేశ్ పల్లె అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో శనివారం జరిగిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ యూత్ ఎంపవర్మెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హనీవెల్ మద్దతుతో అభివృద్ధి చెందుతున్న ప్రాజెక్టు, వ్యక్తుల విజయగాథలను ఆయన తెలియజేశారు. అకాడమిక్ ఎక్సలెన్స్ పెరిగిన ప్లేస్‌మెంట్ అవకాశాల మధ్య కీలకమని పరిశ్రమల అంచనాలను ఆయన వివరించారు. ఔత్సాహిక ఇంజనీర్లకు స్ఫూర్తిదాయకమైన ప్రమాణాలుగా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆధునిక ఇంజనీర్లు క్లిష్టమైన మార్గాన్ని నావిగేట్ చేయడంలో మార్గదర్శకత్వం కోరుతున్నారని ఇంటరాక్టివ్ సెషన్ అకాడమియా పరిశ్రమల మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎఐ విద్యార్థులు ఆచరణాత్మక అనువర్తనాలపై విస్తృత అవగాహనతో ఆయుధాలతో నూతన ప్రేరణతో భాగస్వాములు అయ్యారు. ఈకార్యక్రమంలో ఐసీటి అకాడమీ డైరక్టర్ ఎన్.అమర్‌నాథ్, ప్రిన్సిపల్ డాక్టర్ ఉదయ్‌కిరణ్, ప్లేస్‌మెంట్ అధికారి నీలమ్ సింగ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చాకరిమెట్ల ఆలయంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు

శివ్వంపేట, నవంబర్25 ప్రభాతవార్త:

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే

బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్

రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో చేరిన పలువురు నాయకులు

కోట్‌పల్లి,నవంబరు 25, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు.శనివారం కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి వెళ్ళి బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో చేరిన గుట్టమీద నర్సిములు, 15, మంది నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు సత్యం, మోత్కుపల్లి మాజీ ఎంపీటీసీ మల్లేశం, నాయకులు రాజు, పుల్‌మద్ది నర్సిములు, మహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే నిరుపేదల అభివృద్ధి

ప్రసాద్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బస్వపూర్ బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు

బంట్వారం,నవంబరు 23, (ప్రభాతవార్త) :

రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే నిరుపేదల అభివృద్ధి అవుతుందని కాంగ్రేస్ సీనియర్ నాయకులు సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ రాధాకృష్ణగౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రోంసల్లి గ్రామంలో కాంగ్రేస్ ఇంటింట ప్రచారం నిర్వహింరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్యారంటీలైన అభయ హస్తం, ఉద్యోగాలు, ఉచిత బస్ ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యునిట్‌ల ఉచిత విద్యుత్ లాంటివి అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు ఎస్ని సెల్ అధ్యక్షుడు వెంకటేశం, బాల్‌రాజ్,మారెపల్లి రాజు పాల్గోన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు.....

మండల పరిదిలోని బస్వపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు, యువకులు శనివారం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షంలో వికారాబాద్‌లోని తన నివాసంలో ఖండువలు కప్పుకొని కాంగ్రేస్ పార్టీలో చేరారు. కాంగ్రేస్ గెలుపు కొరకు పట్టుదలతో పని చేయాలని, పని చేసిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని హామి ఇచ్చారు.

బీఆర్ఎస్ పథకాలతో పెరుగుతున్న ఆదరణ

పార్టీ ఖండువ కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్నా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గంచెర్వు మల్లేషం

బంట్వారం,నవంబరు 25, (ప్రభాతవార్త) :

రోజు రోజుకు మండలంలో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతుందని, ఇందుకు పార్టీమెనిఫెస్టో, ఇతర పథకాలతోనెనని మాజీ మార్కెట్ కమిటి చైర్మేన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెర్వు మల్లేషం పేర్కోన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం అనంరం ఎర్రరామదాసు, సందపూరం శ్రీశైలం తదిదరులు బీఆర్ఎస్ ఖండువలు కప్పుకుని ఆయన ఆద్వర్యం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన పథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. దీంతో ప్రజలు స్వచ్చందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కోన్నారు. పక్కాగా మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్,బిజెపి నాయకులు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

ధారూర్ నవంబరు25,ప్రభాతవార్త :

ధారూర్ మండల పరిధిలోని నాగారం,కుమ్మరిపల్లి,ఏబ్బనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్,బిజెపి నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాభీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ...కెసిఆర్ అద్భుతమైన పాలన,రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓబ్యా నాయక్,మల్లేష్ గౌడ్,నరేష్ గౌడ్, అభిషేక్,వెంకటేష్,అరుణ్ నాయక్,పవన్ నాయక్,రాహుల్ నాయక్, మోహన్ నాయక్,మంగళి అనిల్,చాకలి బందప్ప,పాల్గొన్నారు.

జోరుగా హస్తం ప్రచారం

బషీరాబాద్ నవంబరు25,ప్రభాతవార్త :

గ్రామాలలో హస్తం గుర్తు ప్రచారం జోరందుకుంది.బషీరాబాద్ మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు గడప గడపకు ప్రచారం కొనసాగించారు.ఈ ప్రచారంలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగేష్ యాదవ్,రామ్ ప్రసాద్, సతీష్, శ్రీను,బాలయ్య,తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ దోపిడి పాలనను అంతమొందించాలి : బుయ్యని మనోహార్‌రెడ్డి

తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ దోపిడి పాలనను అంతమొందించాలని.. తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి ఫైలెట్ రోహిత్‌రెడ్డిని తరిమికొట్టాలని కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలన అంతా అవినీతి మయంగా మారిందని... కాంగ్రెస్ హాయాంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు ఇండ్లు, సాగు నీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శనివారం తాండూరు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మల్‌రెడ్డిపల్లి, ఇందిరానగర్, హమాలీబస్తీ, గుండుపీర్లుతో పాటు సాయిపూర్ ప్రాంతంలోని పలు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6గ్యారెంటీ పథకాలపై ఆయా వార్డులలో ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలు, వృద్దుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి.. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమంపై నాయకులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హాయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, ఉపాధి కల్పించడంతో పాటు వ్యవసాయానికి సంబంధించి నీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాండూరు ప్రజలు అరాచక పాలనను అంతమొందించాలని.. బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని,



ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న మనోహార్‌రెడ్డి

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, సర్దార్ ఖాన్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ రత్నమాల, కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజా మధుబాల, భీంసింగ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, నాయకులు, బాల్‌రెడ్డి, బంటు వేణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని ముచ్చటగా మూడవసారి సాగనంపడం ఖాయం

టేకులపల్లి గ్రామంలో ఎద్దులపై పర్యాటించిన వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

-వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కోట్‌పల్లి నవంబరు 25, ప్రభాతవార్త:

రెండు సార్లు ఓడిపోయినా కుడా సోయిలేకుండా...బీఆర్ఎస్ నాయకులపై బెదిరింపులు దబాయిస్తున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మూడవసారి సాగనంపడం ఖాయమని వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని టేకులపల్లి, మక్తతాండ, సుద్దోడుక తాండ, బాల్‌రెడ్డి గూడ, చీమలదరి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అయన పర్యాటించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. మనకు మనకు గొడవలు పెట్టి రాక్షసుడిలా శునకానందం పొందే మనోడు కాని మాజీని మన ఇలాకాలో నుండి తరమెద్దామన్నారు. సిజన్‌కు ఒక్కసారి వచ్చే గంగిరెద్దుల్లాంటి రాజకీయ టూరిస్టులకు ఇకపై మన వికారాబాద్ నియోజకవర్గంలో స్థానం లేదన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగనే నియోజకవర్గంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు, పథకం వర్తింపజేయడం జరుగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. అలాగే గ్రామాలల్లో ఒక్కప్పుడు మంచినీరు లేక నానా అవస్థలు పడ్డరోజులు మనకు తెలుసని అదే బీఆర్ఎస్ ప్రభుత్వం రాగనే ప్రతి ఇంటింటికి మీషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మొదటి సంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని ఓటర్లు కోరారు, ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తాం

కందుకూరు, నవంబర్ 25, ప్రభాతవార్త:

అవినీతి అక్రమాల నాలన అంతం కావాలంటే బిఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడాలని ప్రజల అశలు అశయాలు నెరవేరాలంటే కాంగ్రేస్ పార్టీ రావాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని కాంగ్రేస్ పార్టీ వస్తే ఫార్మీసిటీ ని రద్దుచేసి ప్రజల వద్దనుండి తీసుకున్న భూములను రైతులకే తిరిగి అప్పగిస్తామని కాంగ్రేస్ పార్టీ స్టార్ కాంపేనర్ తీన్మార్ మల్లన్న పేర్కోన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్తి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని మీర్ఖాన్‌పేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు తెలంగాణ ప్రజలు పడుతున్న బాదలను తీర్చడానికి కాంగ్రేస్ అధినేత్రి సోనియాగాంది ప్రత్యేక తెలంగాణ ఇస్తే మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ (టిఆర్ఎస్) అధినేత కెసిఆర్ తెలంగాణ సర్వనాషనం అయ్యిందని కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందన్నారు. పార్మా భూములు కోల్పోయిన వారి భూములు తిరిగి వారికే ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అందజేసి పేదల కష్టాలు తీరాస్తుందని కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ అభ్యర్తి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తోపాటు నాయకులు ఏనుగు జంగారెడ్డి, మల్లేష్

మీర్ఖాన్‌పేట గ్రామంలో కాంగ్రేస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో తీన్మార్ మల్లన్న, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

యాదవ్, క్రిష్ణానాయక్, కప్పాటిపాండురంగారెడ్డి, క్రిష్ణరాంభూపాల్ రెడ్డి, డి నర్సింహ్మ, వెంకటేష్, శకుంతలమ్మ, మదన్‌పాల్‌రెడ్డి, జగదీష్, జంగయ్య, కామల్లయ్యతో పాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అబద్దాల పాలన చేస్తున్న బిఆర్ఎస్,బిజెపిలను ఓడించాలి

మొయినాబాద్, చేవెళ్లలో జరిగిన జాగో తెలంగాణ బస్సు యాత్ర సభలో ప్రసంగిస్తున్న జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి

-జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి

మొయినాబాద్, నవంబర్ 25 ప్రభాతవార్త:

అసమర్థ, అహంకార, అబద్దాలతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ పాలన సాగిస్తున్న కెసిఆర్‌ను ఓడించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. జాగో తెలంగాణ బస్సు యాత్ర 23వ రోజు శనివారం మొయినాబాద్, చేవెళ్లలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో మురళి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేల కోట్ల కుంభకోణాలతో కెసిఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవినీతి జరిగిందని అన్నారు. అవినీతి కారణంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందని అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నాశనమైందని, కార్మికుల బతుకులు చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బందు వల్ల రైతులు కాని రైతుల జేబులు నింపుతుంది తప్ప రైతులకు ఉపయోగం లేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను దెబ్బతీసిన కెసిఆర్‌ను ఈసారి ఎన్నికల్లో గద్దె దింపాలని అన్నారు. ఇక మోడీ కేంద్రంలో కార్పొరేట్లకు ప్రజా ధనం దోచి పెట్టడం తప్ప చేసేది ఏమీ లేదని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీని కూడా ఈసారి ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొ.లక్ష్మీనారాయణ, ప్రొ.పద్మజా షా, గోవర్ధన్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాయకులు పులి కల్పన, సతీష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల కుటుంబాలను అక్కున చేర్చుకుంటాం..

-కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్,నవంబర్ 25, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరుల కుటుంబాలను అక్కున చేర్చుకుంటామని కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మధు కాలాని, రాజీవ్‌నగర్, రిక్షా కాలనీ, రామయ్య గూడ, ఎంఐజి కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాద్‌కుమార్ రాకను పురస్కరించుకుని కాలనీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా ులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు వారి స్వస్థలంలో 250 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల కుటుంబాలకు ప్రతి నెల రూ. 25 వేలు పింఛన్ ఇవ్వను న్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంతపార్టీ వాళ్ళనే పట్టించుకోలేరని, అమరుల కుటుంబాల కోసం ఆలోచించే తీరిక ఆయనకు ఎక్కడిదని విమర్శించారు. సంపాదనపై ఉన్న ద్యాస నియోజకవర్గ సమస్యలపై లేదని మండిపడ్డారు. ఏ గ్రామం వెళ్ళినా గతుకుల రోడ్లే దర్శనమిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్లకు కనీసం ప్యాచ్ వర్క్‌లు కూడా చేయలేదని ఎద్దేవ చేశారు.తాను అట్రాసిటీ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టా నని ఎమ్మెల్యే ఆనంద్ ఆరోపణ చేశారని, అది రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పు కుంటానని సవాల్ చేశారు. ఎమ్మెల్యే ఆనంద్ సొంత పార్టీ నేతలపైనే కేసులు పెట్టి ఇబ్బం దులకు గురి చేశారని ఆరోపించారు. పంచలింగాల్ సురేశ్ పై 21 కేసులు పెట్టారని, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డిపై కేసులు పెట్టారని, మున్సిపల్ చైర్‌పర్సన్ పై కూడా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన ఘనత ఎమ్మెల్యే ఆనంద్ కే దక్కిందని మండిపడ్డారు. ఇబ్బందులు పెట్టే ఎమ్మెల్యేను, బీఆర్ఎస్ ప్రభుత్వానికి త్వరలోనే గుణపా ఠం చెప్పాలని, ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, కాంగ్రెస్ పట్టణ

భీంభరత్‌పై తప్పుడు కథనాలు సృష్టికర్త ఎమ్మెల్యే యాదయ్యనే

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

కాలె యాదయ్యను ఫోటోను చూపిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

షాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త : ఓటమి భయంతోనే భీంభరత్‌పై తప్పుడు కథనాలను సృష్టిస్తున్నది ఎమ్మెల్యే కాలె యాదయ్యనే అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవరామ్‌లతో కలిసి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రోజురోజుకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాధరణను చూసి ఎమ్మెల్యే కాలె యాదయ్య తన అనుచరులతో కలిసి కుట్రలకు తెరలేపారన్నారు. యాదయ్య అమాయకుడనే ముసుగులో అందరి కడుపులో తలలు పెడుతూ డ్రామాలు చేస్తాడన్నారు. భీం భరత్‌కు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు అంటింటిన వారిపై స్థానిక ఇన్స్పెక్టర్ యాదయ్య నామమాత్రంగా బైండోవర్ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. పోస్టర్లు అంటించి వారు జడ్పీటీసీతో కలిసి యాదయ్యకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీకి ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని అధికారులు కాపాడాలన్నారు. నియోజకవర్గంలో యాదయ్య అనుచరులు భూముల కబ్జాలు, అక్రమ వెంచర్లలో బాగోతం అందరికి తెలిసిందేనన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ఎన్నికల్లో చేవెళ్ల ప్రజలు యాదయ్యకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు చెన్నయ్య, ఆశోక్, మల్లేష్, మాజీ సర్పంచులు యాదగిరి, సత్యనారాయణ, రవీంద్రనాయక్, బుచ్చయ్య, చెన్నయ్య, పెంటయ్య, సత్తయ్య, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, జాకీర్, నర్సింలు, రషీద్‌పటేల్, ఆక్తర్‌పాష, నాయకులు రాహుల్, కిషోర్‌నాయక్, మాణిక్యం, రఘు, ఆంజనేయులు గౌడ్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, నర్సింలు, యాదయ్య తదితరులు ఉన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజమే

-మండల పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్

అక్కమహదేవిని సన్మానిస్తున్న పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్

పెద్దేముల్, నవంబరు 25, ప్రభాతవార్త:

ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు సహజమేనని మండల పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. పెద్దేముల్ మండలం ఇందూరు జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి బదిలీపై వెళ్ళిన అక్కమహదేవిని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన వారిలో అక్కమహదేవి ఒకరని అన్నారు. మంచి తనానికి, క్రమశిక్షణకు మారుపేరు అక్కమహదేవి అని అన్నారు. అక్కమహదేవిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉపాధ్యాయులు పాఠశాలకు తమ సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు నర్సింగ్‌రావు, జి.నర్సిములు, అంజయ్య, ప్రభాకర్‌రెడ్డి, గొబ్యానాయక్, విజయానంద్, రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

కడ్తాల్,నవంబరు 25 ప్రభాతవార్త :

కడ్తాల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ ఛారిటబుల్ ట్రస్టు రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించింది. సరికొండ గ్రామ పంచాయతీకి చెందిన షబ్బీర్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ షబ్బీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ముదివెన్ గ్రామ పంచాయతీలో మృతి చెందిన కొట్ర పుల్లమ్మ, కొంక రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. తదుపరి ఎక్వాయిపల్లి గ్రామంలో మృతిచెందిన బద్రిపల్లి సత్తయ్య, జయమ్మ కుటుంబాలను పరమర్శించి వారి కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాదయ్య, భారతమ్మ నరసింహగౌడ్, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య జంగయ్య యాదవ్, డైరెక్టర్ వెంకటయ్య, ఉపసర్పంచ్ నరేష్, వినోద్, ముత్యాలు, నాయకులు శ్రీను, రాజు,రాఘు పరెడ్డి, పర్వతాలు, యాదయ్య, శివా, బిక్షపతి, అంజి,నాయకులు పాల్గొన్నారు.

బిజెపి అధికారంలోకి వస్తే అభివృద్ధి

ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి రత్నం సతీమణి ప్రమీల

షాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త :

బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల అన్నారు. శనివారం మండల పరిధిలోని మద్దూర్ గ్రామంలో బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, అందుకే బీజేపీని గెలిపించాలన్నారు. బీజేపీ పార్టీకి ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కనీన ర్వీ రాము, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణయ్య, మహేందర్, నారాయణ, మహేష్, రవిగౌడ్, గోవర్ధన్, విజయ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు

శామీర్‌పేట, నవంబరు 25, ప్రభాతవార్త

అలియాబాద్ గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు, యువకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అలియాబాద్ గ్రామ మాజీ ఉపసర్పంచు, మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి తెలిపారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఎ.నర్సింగ్‌రావు, జి.రాము, టి.రాజు, జి.సతీష్, ఎ.శంకర్, ఎం.సందీప్.టిప్రసాద్, బ్రహ్మచారి, టి.మహేశ్, ఎం.మణికంఠ, టి.అభినాష్, ఎం.సంతోష్, ఎం.హేమంత్, ఎం.కిషోర్, ఆర్.శ్రీకాంత్, ఎం.శివ, ఎం.నిఖిల్, గణేశ్, పండు, కె.మణిశంకర్, కె.హర్ష,కె.సాయి చరణ్, జి.సంపత్, సి.హెచ్ కార్తిక్